

కలెక్టర్‌తో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

## డబుల్ బెడ్‌రూం ఇండ్లు కేటాయించాలి

**కలెక్టర్ రాహుల్ శర్మను కోరిన మాజీ ఎమ్మెల్యే గండ్ర**

భూపాలపల్లి రూరల్, నవంబర్ 6 : డబుల్ బెడ్ రూమ్ విషయంపై చర్చించి త్వరగా లబ్ధిదారులకు కేటాయించి హక్కు పత్రాలు అందజేయాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి కలెక్టర్ రాహుల్‌శర్మను కోరారు. బుధవారం ఆయన కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సర్పంచులు డీఎంఎఫ్‌టీ నిధుల ద్వారా గ్రామాల్లో చేసిన పనుల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. వాటిని వెంటనే విడుదల చేయాలని కలెక్టర్‌ను కోరారు. భాస్కర్‌గడ్డలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు డ్రా పద్ధతిలో జిల్లా, మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు, మీడియా మిత్రుల సమక్షంలో లబ్ధిదారులను ఎంపిక చేసి వారికి బ్లాక్, ప్లాట్‌లను కేటాయించడంతో పాటుగా నాటి మంత్రి కేటీఆర్ సమక్షంలో గృహ ప్రవేశాలు చేపించామన్నారు. కొంతమందికి హక్కు పత్రాలను కూడా ఇచ్చినట్లు వివరించారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



వెంకటస్వామి తండ్రి సమ్మయ్యను పరామర్శిస్తున్న పుట్ట మధు

## బీఆర్‌ఎస్ నేతకు పుట్ట మధు పరామర్శ

కాటారం, నవంబర్ 6 : మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్‌ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు బుధవారం పర్యటించారు. కాటారంలో బీఆర్‌ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గొండగొర్ల వెంకటస్వామి తండ్రి సమ్మయ్య మంగళవారం రోడ్డు ప్రమాదంలో గాయపడగా అతడిని పరామర్శించారు. చింతకానిలో బీఆర్‌ఎస్ నేత చందా శ్రీనివాస్ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల ఇన్‌చార్జి జోడు శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, పార్టీ మండల ఉపాధ్యక్షులు మందల లక్ష్మారెడ్డి, ఊర వెంకటేశ్వర్‌రావు, నాయకులు తైనేని సతీశ్, జాడి శ్రీశైలం, రాజు, శ్రీలక్ష్మి, మమత, గాలి సడువలి, వెంకటస్వామి, రమేశ్, సమ్మయ్య, ప్రశాంత్, చెన్నకేశవులు, రాజబాపు, రాజమొగిళి, బానయ్య, రాజయ్య, మహేశ్ పాల్గొన్నారు.

## ఎండ్ల బండిని ఢీకొన్న లారీ

**ఇద్దరికి తీవ్రగాయాలు, ఒకరి పరిస్థితి విషమం**

భూపాలపల్లి రూరల్, నవంబర్ 6 : భూపాలపల్లి పట్టణంలోని కేటీకే-5 ఇంక్లైన్ కమాన్ జాతీయ రహదారిపై ఎండ్ల బండిని లారీ ఢీకొట్టడంతో ఇద్దరికి తీవ్ర గాయాలవగా ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. స్థానికుల కథనం ప్రకారం.. వేశాలపల్లి గ్రామానికి దాసరి రాజయ్య, ముల్కల కొమురయ్య బుధవారం ఉదయం కృష్ణకాలనీకి ఎండ్లబండిపై వచ్చి పనులు ముగించుకొని రాత్రి 8 గంటల సమయంలో వెళ్తున్నారు. ఈ క్రమంలో కేటీకే-5 ఇంక్లైన్ కమాన్ జాతీయ రహదారి పై క్రాంతి లారీ ట్రాన్స్‌పోర్టుకు చెందిన లారీ వరంగల్ వైపుకు వెళ్తూ ఎండ్ల బండిని ఢీకొట్టింది. అందులో ఉన్న దాసరి రాజయ్య, ముల్కల కొమురయ్యకు తీవ్ర గాయాలు కాగా ఎద్దు కాలు విరిగింది. విషయం భూపాలపల్లి ఎస్సై సుధాకర్ అక్కడికి చేరుకొని అంబులెన్స్‌లో జిల్లా కేంద్రంలోని 100 పడకల దవాఖానకు క్షతగాత్రులను తరలించారు. వీరిలో ముల్కల కొమురయ్య పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని ఎస్సై సుధాకర్ తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

సెప్టిక్ ట్యాంక్ క్లినర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326503

CHANGE OF NAME
I, CHINTAKINDI SRINIVAS LAXMAN S/o Laxman Gangaram Chintakindi R/o H.No.1-7-1326, Flat No.502, Road No.5, VSM Nilayam, Advocates Colony, Hanamkonda, Hanamkonda. Have changed my name from CHINTAKINDI SRINIVAS LAXMAN to CHINTAKINDI SRINIVAS and solemnly declare.

WANTED HELPERS
jobs Apply Now!
★ హైదరాబాద్ నందు 5 స్టార్ హోటల్‌లో పని చేయుటకు "హెల్పర్లు" కావలెను. 12 గంటల డ్యూటీ, 18,000/- జీతం, రూమ్+ఫుడ్ ఫ్రీ. వయస్సు: 18-30 సం||లు. No Consultency, Direct Job. Contact: 9885283513.
NT-335863_All

CHANGE OF NAME
★ I, AFREEN KHANAM (Old Name) W/o. ABDUL HAMEED KHAN, R/o. H.No: 2-1-260, STREET: DUBBA WADA, Mandal: METPALLY-505325, District Jagtial, Telangana, Have changed my name as AFREEN NAAZ.
NTK-325733

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం: 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

# సర్వే సిబ్బందికి తప్పుడు సమాచారం ఇవ్వొద్దు

- ఇంటింటి సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలి
- భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ

గణపురం/ కృష్ణకాలనీ నవంబర్ 6: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సర్వేలో ప్రజలు సిబ్బందికి తప్పుడు సమాచారం ఇవ్వొద్దని కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. బుధవారం గణపురం మండలకేంద్రం, భూపాలపల్లి మున్సిపల్ పరిధి కృష్ణకాలనీలో నిర్వహిస్తున్న హౌస్ లిస్టింగ్ సర్వే ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారులు ఇంటింటికి వెళ్లి డోర్ స్టిక్కర్ అంటించి సర్వే ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. సర్వే చేసిన ఫాంలను కంప్యూటర్ ఆపరేటర్లతో ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ఆపరేటర్ల కొరత ఉంటే సంఖ్యను పెంచి పనులు వేగవంతంగా పూర్తయ్యేలా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. కుటుంబ వివరాలు చెప్తే ఏదో జరుగుతుందనే అపోహ వద్దని, వివరాలు గోప్యంగా ఉంచుతామని ఆయన ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో భూపాలపల్లి నియోజకవర్గ నోడల్ ఆఫీసర్, ఆర్డీవో మంగీలాల్, తహసీల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో భాస్కర్, అంగన్‌వాడీ సూపర్ వైజర్ లక్ష్మి, ఎంఈవో ఉరుగొండ ఉప్పలయ్య, ఎన్యూమరేటర్ సుభాష్ పాల్గొన్నారు.

### ప్రతీ నివాసానికి స్టిక్కర్ వేయాలి

మంగపేట/ మహదేవపూర్/కాటారం/ గోవిందరావుపేట : సమగ్ర సర్వే నిమిత్తం గుర్తించిన ప్రతీ నివాసానికి స్టిక్కర్ వేయాలని ములుగు అడిషనల్ కలెక్టర్ సంపత్‌రావు సూచించారు. మండలంలోని చుంచుపల్లిలో ఆయన బుధవారం అధికారులతో మాట్లాడారు. 25 పంచాయతీల్లో నిర్వహించబోయే సమగ్ర కుటుంబ సర్వే కోసం ఒక్క ఇల్లు కూడా తప్పిపోకుండా స్టిక్కర్ వేయాలన్నారు. ఆయన వెంట ఎంపీడీవో భద్రు, సూపరింటెండెంట్ సుదర్శన్ ఉన్నారు. మహదేవపూర్ మండలకేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఎన్యూమరేటర్స్ ఇంటిటికీ తిరుగుతూ వివరాలను సేకరించినట్లు ఎంపీడీవో వెంకటేశ్వర్లు తెలిపారు. కార్యక్రమంలో జీపీ కార్యదర్శులు రమేశ్, కల్పన, సృజన్, మహేశ్, సతీశ్ పాల్గొన్నారు. కాటారం మండలంలో 8 మంది సూపర్‌వైజర్లు, 89 మంది ఎన్యుమరేటర్లు ఇంటింటా సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాన్ని మొదలు పెట్టారు. తమకు కేటాయించిన బ్లాకుల్లో సర్వే చేయబోయే ఇళ్లకు సంబంధించిన లిస్టింగ్, స్టిక్కరింగ్ చేశారు. ఎంపీడీవో బాబు, తహసీల్దార్ నాగరాజు, ఎంపీవో వీరస్వామి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో సర్వే సూపర్‌వైజర్లు డీటీ రాంమోహన్, ఆర్ఐ వెంకన్న, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు వీణ, శివరాణి, ఏపీఎం లవకుమార్, ఏపీవో వెంకన్న, ఈసీ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. గోవిందరావుపేట మండలంలో ఎంపీడీవో జవహర్‌రెడ్డి, తహసీల్దార్ సృజన్‌కుమార్ ఇంటింటికి వేసిన స్టిక్కరింగ్ పరిశీలించారు. కార్యక్రమంలో ఎన్యుమరేటర్స్, ఎంపీవో శరత్, కార్యదర్శులు పాల్గొన్నారు.



గణపురం : ఎన్యూమరేటర్‌కు సూచనలు చేస్తున్న కలెక్టర్ రాహుల్‌శర్మ



మంగపేట : అధికారులతో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ సంపత్‌రావు

## జాతర భక్తులకు ఏర్పాట్లు చేయాలి

**భూపాపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ**

భూపాలపల్లి రూరల్, నవంబర్ 6 : బుగులోని వేంకటేశ్వరస్వామి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. జాతర నిర్వహణపై బుధవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన సమన్వయ కమిటీ సమావేశానికి ఎమ్మెల్యే జీఎస్ఆర్‌తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 14న జాతర ప్రారంభం అవుతున్నందున వారం రోజుల్లో అప్పగించిన పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. 24 గంటలు నిరంతర విద్యుత్ సరఫరా చేసేందుకు తక్షణమే పనులు ప్రారంభించాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవాలయానికి వచ్చే అన్ని రహదారులను మరమ్మత్తు చేయాలన్నారు. తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. నిరంతరం పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని డీపీవోకు సూచించారు. విధుల్లో ఉండే సిబ్బందికి ఐడీ కార్డులు జారీ చేయాలన్నారు. పాండవుల గుట్ట నుంచి వేంకటేశ్వరస్వామి దేవాలయం వరకు శాశ్వత రహదారి నిర్మాణానికి అటవీశాఖకు నివేదికలు పంపాలని సూచించారు. అనంతరం జాతర గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా అటవీశాఖ అధికారి వసంత, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డీపీవో నారాయణరావు, డీఎంహెచ్‌వో మధుసూదన్, డీఎస్పీ సంపత్ రావు, అగ్నిమాపక అధికారి శ్రీనివాస్, దేవాలయ ఈవో శ్రీనివాస్, చైర్మన్ రుంటాల వెంకటస్వామి పాల్గొన్నారు.

## సర్వేకు ప్రజలు సహకరించాలి : కలెక్టర్

ములుగురూరల్, నవంబర్ 6 : సమగ్ర కుటుంబ సర్వే కోసం ఇంటింటికీ వచ్చే ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించాలని కలెక్టర్ టీఎస్ దివాకర బుధవారం ఒక ప్రకటనలో కోరారు. తొమ్మిది మండలాల్లో 88,071 ఇండ్ల సర్వేకు 902 ఎన్యుమరేషన్ బ్లాక్‌లను ఏర్పాటు చేసి 721 మంది ఎన్యుమరేటర్లను నియమించడంతో పాటు మరో 103 మందిని అదనంగా ఉంచామన్నా రు. పర్యవేక్షణకు 71మంది అధికారులను నియమించి మరో 15 మందిని రిజర్వులో ఉంచినట్లు పేర్కొన్నారు. ప్రజలు సర్వే ఫాం ఉన్న పూర్తి వివరాలు తెలియజేయాలని, ఎలాంటి భయం అవసరంలేదన్నారు. సర్వేను నిరంతరం మూడు స్థాయిలో పర్యవేక్షించి లోటు పాట్లు లేకుండా ఏర్పాట్లు చేశామన్నారు.

## మహిళ మెడలోంచి పుస్తెలతాడు అపహరణ

టేకుమట్ల, నవంబర్ 6 : టేకుమట్ల మండలంలోని రాఘవరెడ్డిపేట-మొగుళ్లపల్లి మండలం ఇప్పలపల్లి గ్రామాల మధ్యలో బుధవారం ఓ మహిళ మెడలోని పుస్తెలతాడును దుండగులు లాక్కెళ్లారు. పోలీసులు, బాధితుల కథనం ప్రకారం.. పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన పులిగార్ల వనజ-చేరాలు పత్తి పంటను అమ్ము కునేందుకు కరీంనగర్ జిల్లా జమ్మికుంటకు వెళ్లారు. తర్వాత చిట్యాల మండలం వరికోల్‌పల్లిలో ఫంక్షన్‌కు బైక్‌పై వెళ్తున్నారు. ఈ క్రమంలో రాఘవరెడ్డిపేట-ఇప్పలపల్లి గ్రామాల మధ్య ఒకరు హెల్మెట్ పెట్టకుని, మరొకరు మాస్క్‌తో నంబర్ ప్లేట్ లేని కొత్త పల్సర్ బైక్‌పై వచ్చి వనజ మెడలోని మూడున్నర తులాల బంగారు పుస్తెల తాడును తెంపుకెళ్లారు. దీంతో దంపతులు కేకలు వేస్తూ వారిని వెంబడించినా ఫలితంలేకుండా పోయింది. రాఘవరెడ్డిపేట గ్రామస్తులు అడ్డుకునే ప్రయత్నం చేసిన దొరకలేదు. బాధితులు టేకుమట్ల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, ఘటనా స్థలిని ఎస్సై ప్రసాద్, చిట్యాల సీఐ మల్లేశ్ యాదవ్ పరిశీలించారు. సీసీ కెమెరాల ఆధారంగా నిందితులను గుర్తించనున్నట్లు ఎస్సై తెలిపారు.

## టేకు దుంగల పట్టివేత

వెంకటాపూర్, నవంబర్ 6 : మండలకేంద్రంలో అటవీ శాఖ అధికారులు బుధవారం కార్పెంటర్ల ఇండ్లలో 28 టేకు దుంగలను స్వాధీనం చేసుకున్నారు. పస్రా రేంజ్ ఆఫీసర్ మాధవీ శీతల్ సిబ్బందితో తనిఖీలు చేపట్టి స్వాధీనం చేసుకున్న టేకు దుంగలను రేంజ్ కార్యలయానికి తరలించారు. కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ నర్సయ్య, బీట్ ఆఫీసర్ సౌజన్య, సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడల్లో ఐటీడీఏకు గోల్డ్ మెడల్స్

ఏటూరునాగారం, నవంబర్ 6 : ఉట్నూరులో నిర్వహిస్తున్న గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల ఐదో రాష్ట్ర స్థాయి క్రీడల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి ఐటీడీఏ తరపున పాల్గొన్న క్రీడాకారులు అథ్లెటిక్స్ విభాగంలో గోల్డ్‌మెడల్స్ సాధించినట్లు ఫిజికల్ డైరెక్టర్ ఆదినారాయణ తెలిపారు. ఏటూరునాగారం, ఉట్నూరు, భద్రాచలం ఐటీడీఏల నుంచి క్రీడాకారులు పాల్గొన్నట్లు ఆయన పేర్కొన్నారు. బుధవారం రెండో రోజు జరిగిన క్రీడల్లో భాగంగా అథ్లెటిక్స్‌లో వివిధ విభాగాల్లో పాల్గొన్న క్రీడాకారులు మెడల్స్ సాధించినట్లు తెలిపారు. వారిని ఐటీడీఏ పీవో, గిరిజన సంక్షేమశాఖ డీడీలు అభినందించారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు విద్యార్థుల ఎంపిక

ములుగురూరల్, నవంబర్ 6 : అండర్-17 విభాగంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు గురుకులానికి చెందిన విద్యార్థులు ఎంపికైనట్లు మల్లంపల్లిలో కొనసాగుతున్న ఏటూరునాగారం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ అంకయ్య తెలిపారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను ఆయన బుధవారం అభినందించారు. అనంతరం దేవరాజు, జశ్వంత్ యాదాద్రి భువనగిరి జిల్లాలో నేటి నుంచి 9వ తేదీ వరకు జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ ప్రిన్సిపాల్ వాసుదేవ్, జూనియర్ ప్రిన్సిపాల్ ఎండీ రహీమ్‌పాషా, పీడీ శ్రీధర్, ఉపాధ్యాయులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## సమగ్ర సర్వే సక్రమంగా చేయాలి

వాజేడు, నవంబర్ 6 : ప్రభుత్వం చేపట్టిన కులగణన సమగ్ర సర్వే సక్రమంగా నిర్వహించాలని నేతకాని కుల హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిన్నికృష్ణ అన్నారు. మండలంలోని చంద్రుపట్లలో బుధవారం సంఘం మండల అధ్యక్షుడు చెన్నూరు వినోద్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తే నేతకాని కులాన్ని ఎ కేటగిరిలో చేర్చాలని డిమాండ్ చేశారు. సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి గోగు మల్లయ్య, నాయకులు పాల్గొన్నారు.

## కార్మికుల సొమ్ముతోనే యూనియన్ ఆఫీసుల నిర్మాణం

మంగపేట, నవంబర్ 6 : బిల్ట్ ఫ్యాక్టరీకి చెందిన కార్మికుల సొమ్ముతోనే కమలాపురంలో వివిధ కార్మిక యూనియన్ల కార్యాలయాల నిర్మాణం జరిగిందని పలువురు కార్మికులు ఆరోపించారు. బుధవారం వారు గ్రామ పంచాయతీ వద్ద విలేకరులతో మాట్లాడారు. ఫ్యాక్టరీ నిర్మాణ సమయంలో కార్మికుల డబ్బుతోనే నిర్మించిన యూనియన్ ఆఫీసులను అమ్మితే సహించేది లేదన్నారు. ఆఫీసులు అమ్మినా, లీజుకు ఇచ్చినా, పంచాయతీలో పేరు మార్చినా ఒప్పుకోమని స్పష్టం చేశారు. ఈ మేరకు గ్రామ పంచాయతీలో వినతిపత్రం అందజేశారు.

# పేదలందరికీ సంక్షేమ పథకాలు

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**

గణపురం/ మొగుళ్లపల్లి, నవంబర్ 6 : రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అంతంత మాత్రమే ఉన్నా పేదలందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. బుధవారం గణపురం మండలకేంద్రంలోని రైతు వేదికలో 72 మందికి, మొగుళ్లపల్లి రైతు వేదికలో 64 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేయించి అభివృద్ధి పనులు చేయిస్తున్నానన్నారు. త్వరలోనే గణపురం మండలకేంద్రంలో సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేస్తామన్నారు. గణపసముద్రాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. అంతకు ముందు ధర్మారావుపేట రోడ్డులో ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ నూతన కార్యాలయాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. మొగుళ్లపల్లి మండలకేంద్రంలో నిర్మించిన పెద్దమ్మ తల్లి ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో భాస్కర్, మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య, వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, సొసైటీ చైర్మన్ కన్నెబోయిన కుమార్‌యాదవ్, కాంగ్రెస్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ వైస్ చైర్మన్ దూడపాక శంకర్, నాయకులు విడిదినేని అశోక్, కటుకూరి శ్రీనివాస్, మోటపోతుల శివశంకర్‌గౌడ్, నారగాని దేవేందర్ గౌడ్, కొత్త వెంకన్న, వడ్ల నారాయణగౌడ్, బోనాల రాజమౌళి, సుంకరి సుధాకర్‌రెడ్డి, చింతిరెడ్డి సమ్మిరెడ్డి, మార్నేని ఉపేందర్‌రావు, ఓరుగంటి కృష్ణ, దోమల రాజయ్య, దూడపాక దుర్గయ్య, బోయిని సాంబయ్య, పిడిశెట్టి దేవేందర్, బొల్లెద్ల ప్రభాకర్‌రెడ్డి, ఉడుత రవీందర్, పంచాయతీ కార్యదర్శి ఉమ్మల్ల విజేందర్, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ రఫీ, తహసీల్దార్ సునీత, ఎంపీడీవో హుస్సేన్, ఆర్ఐ సురేందర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఆకుతోట కుమారస్వామి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ పోలినేని లింగారావు, తక్కలపల్లి రాజు, ఎర్రబెల్లి పున్నంచందర్‌రావు, ఏలేటి శివరెడ్డి, పెద్దమ్మ తల్లి ఆలయ కమిటీ అధ్యక్షుడు కందుల సమ్మయ్య, రావిచెట్టు రమేశ్, కందుల చంద్రయ్య, వనం ఓదెలు పాల్గొన్నారు.



పెన్షనర్స్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

### రైస్ మిల్లు పెట్టుకోవాలనుకుంటే సబ్సిడీ లోన్లు ఇప్పిస్తా

భూపాలపల్లి రూరల్ : కొత్తగా రైస్ మిల్లు పెట్టుకోవాలనుకునే వారికి సీఎంతో మాట్లాడి సబ్సిడీ కింద లోన్లు ఇప్పిస్తానని ఎమ్మెల్యే జీఎస్ఆర్ అన్నారు. బుధవారం మంజూర్‌నగర్ ఏఎస్ఆర్ గార్డెన్‌లో జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ కార్యవర్గం ప్రమాణ స్వీకారానికి ఆయన హాజరయ్యారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడిగా పెరుమండ్ల తిరుపతిగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా యంసాని సంతోష్, కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. రైస్ మిల్ యజమానులు ఒక క్వింటాల్ సన్న వడ్లకు 60 కిలోల బియ్యం, దొడ్డు వడ్లకు 66 కిలోలు బియ్యం ఇచ్చి ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో రైస్ మిల్ అసోసియేషన్ జిల్లా నాయకులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



గ్రామస్తులతో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీ

## కొండాయిలో అదనపు కలెక్టర్ పర్యటన

ఏటూరునాగారం, నవంబర్ 6 : వరద ముంపునకు గురవుతున్న కొండాయి గ్రామాన్ని సురక్షిత ప్రాంతానికి తరలించే విషయమై అడిషనల్ కలెక్టర్ మహేందర్‌జీ బుధవారం గ్రామాన్ని సందర్శించి గ్రామస్తులతో మాట్లాడారు. రెండేళ్ల క్రితం వచ్చిన వరదలతో జరిగిన నష్టాన్ని మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, గ్రామస్తులు వివరించారు. పునరావాసం కల్పించే విషయమై వారితో చర్చించారు. గోవిందరాజు కాలనీకి సమీపంలో ఉన్న స్థలం తమ ఇండ్ల స్థలాలు కేటాయించాలని అడిషనల్ కలెక్టర్‌కు విన్నవించారు. కాగా, తరచూ వరదతో ప్రమాదం ఉన్నందున వాగు ఇవతలి వైపున దొడ్ల గ్రామ సమీపంలో ప్రభుత్వ భూమి ఉంటే పరిశీలించి అక్కడికే గ్రామాన్ని తరలిస్తే బాగుంటందని అడిషనల్ కలెక్టర్ వ్యక్తం చేశారు. కాగా, గ్రామస్తులు కూడా సుముఖత వ్యక్తం చేశారు. ఇక్కడ 177 కుటుంబాలు 14.31 ఎకరాల స్థలంలో ఉంటున్నారని మహేందర్‌జీ వివరించారు. 15 ఎకరాల వరకు కేటాయిస్తే సరిపోతుందన్నారు. ఇదే విషయాన్ని జిల్లా కలెక్టర్‌కు నివేదించనున్నట్లు పేర్కొన్నారు.

**ఇసుక క్వారీ సందర్శన**

అనంతరం జంపన్నవాగులో ఏర్పాటు చేస్తున్న ఇసుక క్వారీని సందర్శించారు. కలెక్టర్ ఇచ్చిన అనుమతి పత్రాన్ని పరిశీలించి అసలు ఏంజరుగుతుందో తెలుసుకున్నారు. ఇక్కడ క్వారీ ఏర్పాటు చేయడం వల్ల తమకు నష్టం జరుగుతుందని కొండాయి గ్రామస్తులు విన్నవించినట్లు అడిషనల్ కలెక్టర్ మహేందర్‌జీ తెలిపారు. పంట భూములు కొట్టుకుపోయే అవకాశాలు ఉన్నందున క్వారీకి అనుమతి ఇవ్వద్దని కోరినట్లు ఆయన తెలిపారు. ఇదే విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకపోనున్నట్లు పేర్కొన్నారు. ఆయన వెంట తహసీల్దార్ జగదీశ్వర్, ఆర్ఐ కిరణ్ ఉన్నారు.

## విద్యుత్ అధికారుల పొలంబాట

మంగపేట, నవంబర్ 6 : మండలంలోని రాజుపేటలో బుధవారం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఎన్పీడీసీఎల్ డీఈ నాగేశ్వర్‌రావు, ఏడీఈ సుధాకర్ బృందం పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తమ మోటార్ల వద్ద విధిగా కెపాసిటర్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వాటి వల్ల కలిగే ప్రయోజనాలు, ఆటో స్టార్టర్ల వల్ల కలిగే నష్టాలను వివరించారు. ఈ సందర్భంగా రైతులు వ్యక్తపరిచిన సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో ఏఈ కృష్ణారావు, సబ్ ఇంజినీర్ వెంకటేశ్, లైన్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

## పంటలను ధ్వంసం చేసిన రెవెన్యూ అధికారులు

ఏటూరునాగారం, నవంబర్ 6 : మండల కేంద్రంలోని ఎక్కెల శివారు సర్వే నంబర్ 97లో ఉన్న భూమిలో మొక్కజొన్న, మినప సాగు చేస్తుండగా రెవెన్యూ అధికారులు బుధవారం ఉదయం డోజర్లతో వచ్చి ధ్వంసం చేసినట్లు సాగుదారులు ఈక మహాలక్ష్మి, బీ చంద్రకళ తెలిపారు. ఎనిమిది ఎకరాల్లో పంట నష్టం జరిగిందన్నారు. సెరీకల్చర్ విభాగానికి చెందిన అధికారులు ఇచ్చిన తప్పుడు సమాచారంతో రెవెన్యూ అధికారులు ధ్వంసం చేశారని వారు పేర్కొన్నారు. కాగా, ఐటీడీఏలోని సెరీకల్చర్ విభాగానికి చెందిన భూమిలో పంట సాగు చేస్తున్నారని, గతంలో సాగు చేయద్దని నోటీసులు కూడా జారీ చేశామని తహసీల్దార్ జగదీశ్వర్ తెలిపారు. ఇది ప్రభుత్వ భూమిగా ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం భూమిని కాపాడడంలో భాగంగా సెరీకల్చర్ అధికారులు ఇచ్చిన సమాచారం మేరకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

## పోలీసులు అదుపులో గొల్లగుడి నిందితులు ?

వెంకటాపూర్, నవంబర్ 6 : రామప్ప ఉపాలయమైన గొల్లగుడిని ధ్వంసం చేయగా నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సమాచారం?. గత సెప్టెంబర్ 23న గొల్లగుడిలో నిధుల కోసం ఆలయపై కప్పును ధ్వంసం చేయగా కేంద్ర పురావస్తు అధికారుల ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేపట్టారు. స్థానికులు, సిబ్బందితో పాటు బయ్యారం గ్రామానికి చెందిన నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది.

## ప్రజలకు వందశాతం ఇంటర్‌నెట్ అందించండి

భూపాలపల్లి రూరల్, నవంబర్ 6 : జిల్లాలో నూరు శాతం సాచురేషన్ మోడ్‌లో ఇంటర్‌నెట్ సేవలు అందించాలని కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. బుధవారం ఇంటర్‌నెట్ సేవలపై బీఎస్ఎన్ఎల్, జియో, ఎయిర్ టెల్ తదితర సర్వీస్ ప్రొవైడర్లతో కలెక్టర్ సమావేశం నిర్వహించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల వరకు ఇంటర్‌నెట్ సేవలు విస్తరించడం అత్యంత కీలకమని, ఈ లక్ష్యాన్ని సాధించేందుకు సర్వీస్ ప్రొవైడర్లు, అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. పలిమెల, మహదేవపూర్, మహాముత్తారం మండలాల్లో నెట్ వర్క్ సమస్య ఉందని, టవర్ల ఏర్పాటుకు అటవీశాఖ అనుమతులు జారీకి చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, సీపీవో బాబూరావు పాల్గొన్నారు.

## అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా అశోక్ కుమార్

భూపాలపల్లి రూరల్, నవంబర్ 6 : జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్‌గా అశోక్ కుమార్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. కలెక్టర్ రాహుల్‌శర్మను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి మొక్క అందజేశారు. అనంతరం కలెక్టరేట్ ఏవో ఖాజా మోహినుద్దీన్, సిబ్బంది అదనపు కలెక్టర్‌కు మొక్క అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎన్‌హెచ్‌ఎం పోస్టులపై అభ్యంతరాల స్వీకరణ

భూపాలపల్లి రూరల్, నవంబర్ 6 : జిల్లాలోని ఎన్‌హెచ్‌ఎం పోస్టులకు (జాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమం) కాంట్రాక్ట్ పద్ధతిన పనిచేసేందుకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ప్రొవిజనల్ మెరిట్ లిస్ట్, అభ్యంతరాల జాబితాను జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో, www.bhoopalapally.telangana.gov.in. ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో ఉంచినట్లు డీఎంహెచ్‌వో మధుసూదన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు తమ వివరాలు సరిచూసుకొని అభ్యంతరాలు ఉంటే నవంబర్ 8 సాయంత్రం 5 గంటల వరకు సంబంధిత పత్రాలతో సమర్పించాలన్నారు. ఐదు గంటల తర్వాత ఎలాంటి అభ్యంతరాలు స్వీకరించమని, ఎంపికలో పరిగణించబడవని ఆయన తెలిపారు.

## ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు చేయాలి

భూపాలపల్లి రూరల్, నవంబర్ 6: ధాన్యం కొనుగోలుకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. బుధవారం తన ఛాంబర్‌లో ధాన్యం కొనుగోలుపై వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. దొడ్డు, సన్న రకం ధాన్యం గుర్తించాలని, సన్న రకానికి మాత్రమే బోనస్ దక్కేలా చూడాలన్నారు. ధాన్యం కేటాయించిన మిల్లర్లు దిగుమతిలో జాప్యం జరుగకుండా హమాలీలను అందుబాటులో ఉంచాలని తెలిపారు. మార్కెటింగ్ అధికారికి మిల్లర్లు బ్యాంక్ గ్యారంటీ బాండ్స్ ఇవ్వాలన్నారు. సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, పౌర సరఫరాల సంస్థ మేనేజర్ రాములు, సహకార అధికారి వాలియా నాయక్, మార్కెటింగ్ అధికారి కనకశేఖర్, జిల్లా వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, అదనపు డీఆర్డీవో గోవిందరావు పాల్గొన్నారు.

## తాడిచెర్ల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన డీఈవో

మల్హర్, నవంబర్ 6 : మండలంలోని తాడిచెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను డీఈవో రాజేందర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పదో తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రత్యేక తరగతుల నిర్వహణ ఎలా జరుగుతుందో పరిశీలించారు. మెరుగైన విద్యా బోధనపై ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. ఆయన వెంట ఎంఈవో లక్ష్మణ్ ఉన్నారు.

## బదిలీపై వెళ్తున్న జీఎంకు సన్మానం

భూపాలపల్లి రూరల్, నవంబర్ 6 : సింగరేణి భూపాలపల్లి ఏరియా జీఎంగా పనిచేసి బదిలీపై కార్పొరేట్ హెచ్‌ఆర్‌డీ డిపార్ట్‌మెంట్ జనరల్ మేనేజర్‌గా వెళ్తున్న సయ్యద్ హబీబ్ హుస్సేన్‌ను బుధవారం అన్ని గనుల డిపార్ట్‌మెంట్ అధికారులు సన్మానించారు. ఈ సందర్భంగా హుస్సేన్ కొత్తగా వచ్చిన జీఎం రాజేశ్వర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. అధికారులంతా నూతన జీఎంకు సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్‌వోటు జీఎం కవీంద్ర, పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, ఏజీఎం జ్యోతి, ఏసీఎంవో డాక్టర్ పద్మజ, సీఎంవోఏఐ ప్రెసిడెంట్ వెంకటరాంరెడ్డి, గనుల విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన

మహాముత్తారం, నవంబర్ 6: మండలంలోని యామన్‌పల్లి గ్రామ కూడలిలో ఎస్సై మహేందర్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తులకు వ్యక్తిగత సమాచారం చెప్పరాదన్నారు. ఎవరైనా సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930 నంబర్‌కు ఫోన్ చేయాలన్నారు.

## మెరుగైన వైద్య సేవలందించాలి

ములుగురూరల్, నవంబర్ 6 : జిల్లా ప్రజలకు వైద్యాధికారులు, సిబ్బంది మెరుగైన వైద్య సేవలందించాలని జిల్లా వైద్యాధికారి గోపాల్‌రావు అన్నారు. బుధవారం జిల్లాలోని వైద్యాధికారులు, సిబ్బందితో ఆయన సమీక్ష నిర్వహించి మాట్లాడారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను కొనసాగించాలన్నారు. గర్భిణులు, చిన్నారులకు టీకాలు ఇస్తూ ఆరోగ్య భద్రతపై అవగాహన కల్పించాలన్నారు. అనంతరం డీఎంహెచ్‌వోను వైద్యాధికారులు, సిబ్బంది శాలువాలతో సత్కరించారు. డెమో సంపత్, వైద్య సిబ్బంది దుర్గారావు, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలు తనిఖీ

ఏటూరునాగారం, నవంబర్ 6 : మండలకేంద్రంతో పాటు శంకరాజుపల్లి గ్రామంలో ఎరువులు, పురుగుమందుల దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి తేజావతి బుధవారం తనిఖీలు చేపట్టారు. రికార్డులు, స్టాకు నిల్వలు, ధరల పట్టికను పరిశీలించారు. నాణ్యమైన పురుగు మందులు, ఎరువులు మాత్రమే విక్రయించాలని సూచించారు. రైతులు తప్పకుండా బిల్లులు తీసుకోవాలన్నారు. అనంతరం గోగుపల్లి, లింగాపూర్ గ్రామాల పరిసరాల్లో ఉన్న వరి పంటలను పరిశీలించారు. ఆమె వెంట మండల వ్యవసాయ అధికారి వేణుగోపాల్, ఏఈవో రాజు, రైతులు ఉన్నారు.

## 'మాదిగలను మోసం చేసిన సీఎం'

ఏటూరునాగారం, నవంబర్ 6 : ఎస్సీ వర్గీకరణ ప్రకారం ఉద్యోగాలు భర్తీ చేస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వర్గీకరణ లేకండానే 11,062 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి మాదిగలకు మోసం చేశారని ఎమ్మార్పీఎస్ జాతీయనేత మంద కుమార్ ఆరోపించారు. మండలకేంద్రంలో బుధవారం ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ సీఎం వైఖరికి నిరసనగా వచ్చే నెల 21న హైదరాబాద్‌లో నిర్వహించే మాదిగల ధర్మ యుద్ధ మహాసభను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు ఎంపెల్లి శంకర్, వేల్పుల సూరన్న, బొడ్డు దయాకర్, బొర్ర భిక్షపతి, కర్నె గోపి, ఎంపెల్లి జాషువా, నెమలి నర్సయ్య, వావిలాల స్వామి, గజ్జెల ప్రసాద్, కరుణాకర్, వావిలాల సాంబశివరావు, ఆత్కూరి లక్ష్మణ్, పడిదెల సతీశ్, నరేశ్ పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

వెంకటాపురం(నూగూరు), నవంబర్ 6 : మండలకేంద్రంలోని మార్కెట్ కమిటీ ఆవరణలో పీఏసీఎస్ చైర్మన్ చిడెం మోహన్‌రావు బుధవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, 17శాతం తేమ ఉండేలా రైతులు చూసుకొని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని సూచించారు. మాజీ జడ్పీటీసీ పాయం రమణ, సొసైటీ కార్యదర్శి సత్యనారాయణ, డైరెక్టర్లు పల్నాటి ప్రకాశ్, రైతులు చిడెం శివ, జక్కుల సమ్మయ్య, మద్దుకూరి ప్రసాద్ పాల్గొన్నారు.